

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


## సచివాలయాలు తనిఖీ



**బిట్రగుంట, అక్టోబరు 11 ప్రభాతవార్త** బోగోలు మండలంలో మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ బిట్రగుంట, అల్లిమడుగు సచివాలయాల్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాలలో సిబ్బంది పనితీరు, రికార్డుల పరిశీలన, వివిధ శాఖల కార్యదర్శులు ఆయా శాఖలకు సంబంధించి అంశాలపై అవగాహన కలిగి వున్నారా లేదా అని ప్రశ్నించారు. గ్రామ సచివాలయాలు స్థానిక సుపరిపాలనకు మూలస్తంభాలని ప్రజలకు మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. ప్రభుత్వం పౌరులకు అందించేందుకు కొత్తగా ఏర్పాటు చేసిన సేవలు గురించి వాలంటీర్ల ద్వారా ప్రజలకు వివరించాలన్నారు. మండల స్థాయి అధికారులు కూడా సచివాలయాల పనితీరుపై దృష్టి పెట్టి తరచు తనిఖీ చేయాలని ఆయన ఆదేశించారు. అంతకుముందు తహశీల్దార్ కార్యాలయంలో భూరక్ష, భూ సంరక్షణలో భాగంగా ఈసర్వే గ్రామమైన సాంబశివపురం గ్రామానికి సంబంధించి ఈసర్వే పూర్తయిన తొలి జాబితాలో భూహక్కు పట్టా మంజూరు చేయడంలో ఏమైనా పేర్లు కానీ తండ్రి పేరు కానీ ఆధార్ నెంబర్లు, బ్యాంక్ అకౌంట్, భూవర్గీకరణలో మార్పులేమైనా చేయాల్సి వుంటే తప్పులు దొర్లకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీలలో మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జ్ ఎంపిడివో ఆర్.గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్న విజిలెన్స్ అధికారులు



**సంగం అక్టోబర్ 11 ప్రభాతవార్త** సంగంలోని సాయినగర్ ప్రాంతంలో అక్రమంగా రేషన్ బియ్యం కలిగియున్న ఇండ్లపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. బాలయ్యఅనే వ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యం కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముతున్నారన్న సమాచారంతో విజిలెన్స్ సిఐ మాణిక్యాలరావు,సివిల్ సప్లయ్ డిప్యూటి తహసిల్దారు మురళీలు తనీఖిలు నిర్వహించి రెండు ఇండ్లలో భారీగాఉన్న రేషన్ బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే 26 గ్యాస్ సిలిండర్లు గుర్తించి వాటిని స్వాదీనం చేసుకున్నారు. రేషన్‌బియ్యం,సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్బంగా సిఐ మాణికా ్యలరావు మాట్లాడుతు ప్రభుత్వం మంచి ఉద్దేశంతో నిరుపేదలకు బియ్యం పంపిణి చేస్తుంటే ప్రజల బియ్యాన్ని అమ్ముకోవడం సరికాదని అన్నారు. ఎవరైనా రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసినా,అధిక రేట్లుక అమ్ముతున్నా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది పాల్గోన్నారు.

## విశ్వవిద్యాలయంలో స్పోర్ట్ మీటింగ్



**వెంకటాచలం అక్టోబర్ 11 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో స్పోర్ట్ మీటింగ్ చెర్మన్ ఆచార్య సుందరవల్లి అద్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశములో స్పోర్ట్ అభివృద్ధికి బాట వేశారు.ముఖ్యమగా సింధుటిక్,బాస్కెట్‌బాలు,కోర్టు, విశ్వవిద్యాలయ క్రికెట్ గ్రౌండ్,అదునీకరించి అంతర్ కళశాల పోటీలకు గ్రౌండ్ సిద్దం చేసి,నిదులు సమకూర్చుట జరిగింది,కేంద్ర నిదులు కోసం ఇండియా పదకం ద్వారా 400 మీటర్ రన్నింగ్, 50 మీటర్ సిమ్మింగ్‌పూల్,ఇండోర్ స్టేడియం అప్లె చేయచున్నారు.స్పోర్ట్ గేమ్స్ గురించి చర్చించారు.ఈకార్యక్రములో రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, విజయనందబాబు,శ్రీనివాసరావు,శివశంకర్‌రెడ్డి,లక్ష్మీ ప్రసన్న,మదుసుదన్‌వర్మ,రవీంద్రబాబు,తదితరులు పాల్గోన్నారు.

## చంద్రబాబుకు ఇక చరమగీతమే



**విడవలూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త** విడవలూరు మండలం వావిళ్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం అట్టహాసం జరిగింది.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు నియోజకవర్గంలో ఇప్పటివరకు 17 వేల 589 గడపలు తిరిగడం జరిగిందని అన్నారు. వావిళ్ల గ్రామంలో 46 ఇండ్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు. మూడున్నార కోట్లు రూపాయాలు నిధులను రోడ్డు నిర్మాణాలకు మంజూరు చేసినటు ్లు తెలిపారు.వావిళ్ల నుండి విడవలూరు వరకు కోటి 50 లక్షలు,వావిళ్ల నుండి అలగానిపాడు వరకు 91 లక్షలు,వావిళ్ల నుండి అలగానిపాడు రామతీర్థం రోడ్డుకు కోటి రూపాయాలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. వైఎస్ఆర్ చేయూత కింద 3100 మందికి ఐదు కోట్లా 81 లక్ష 25 వేల రూపాయాలు చెక్కును అందజేయడం జరిగిందని అన్నారు. సున్నా వడ్డీ పథకం కింద ఐదు గ్రూపులకు 49 లక్షలు అందించడం జరిగిందని తెలిపారు.ఈ నిదులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అందిస్తున్నారని తెలిపారు. టిడిపికి భవిష్యత్తు లేదని లేదని జగనన్న శాశ్వత ముఖ్యమంత్రి అని అన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు చంద్రశేఖర్, ఎంపిడిఒ సుబ్రమణ్యం, సిఐ కోటేశ్వరరావు, ఎస్ఐ భాస్కర్‌బాబు, వైసిపి మండల పార్టీ కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, గౌరవాద్యక్షులు నవీన్‌రెడ్డి, జడ్‌పిటిసి తుమ్మల లక్ష్మయ్య, ఎంపిటిసి తాతారామారావు, సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## నగరాభివృద్ధికి నిరంతర కృషి

**నెల్లూరురూరల్, ఆగష్టు11 ప్రభాతవార్త** నగర అభివృద్ధికి నిరంతర కృషి చేస్తామని మాజీమంత్రి, సిటి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. మంగళవారం నగరంలోని 42వ డివిజన్‌లో ఆయన పర్యటించారు. స్థానిక ఖుద్దూస్‌నగర్ ఆర్చి వద్ద రూ.27లక్షల అంచనాలతో నిర్మించనున్న సిమెంటు రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, అభివృద్ధిలో నగరాన్ని ఆదర్శవంతం చేస్తామన్నారు. స్థానికంగా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో డిప్యూటి మేయర్ ఖలీల్‌అహ్మద్, కార్పోరేటర్ కరీముల్లా తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గీతాంజలిలో ఈనెల 14 న ఉచిత నేత్ర వైద్యశిబిరం

కోవూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 14 వ తేదిన మెగా ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు కాలేజి కరస్పాండెంట్ ఎన్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కళాశాలలో ఆయన మాట్లాడుతు నేత్ర వైద్యులు డాక్టర్ బి రాజేంద్రరెడ్డి ఆద్వర్యంలో ఈ వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని గంగవరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ శిబిరాన్ని పూర్తి స్దాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# వేటు పడింది

### -డిఎంతోపాటు ఐదుగురు అధికారుల సస్పెన్షన్



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 11 ప్రభాతవార్త** జిల్లా పౌరఫరాలసంస్థ మేనేజర్ కార్యాలయం వేదికగా జరిగిన రూ. కోట్లాది రూపాయల కుంభకోణానికి సంబంధించి ప్రాధమికంగా బాధ్యులుగా గుర్తించిన అయిదుమంది అధికారులపై వేటు పడింది. జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మతోపాటు గతంలో నెల్లూరులో పనిచేసి ప్రస్తుతం బాపట్లలో పనిచేస్తున్న సిహెచ్.జయశంకర్ (అసిస్టెంట్ మేనేజర్-అకౌంట్స్), గతంలో నెల్లూరులో పనిచేసి ప్రస్తుతం ప్రకాశంజిల్లాలో పనిచేస్తున్న ఎన్.రాధమ్మ (అసిస్టెంట్ మేనేజర్-జనరల్), నెల్లూరులోనే పనిచేస్తున్న ఎంవీవీడీశర్మ (అసిస్టెంట్ మేనేజర్-జనరల్), నెల్లూరులోనే పనిచేస్తున్న టి.అరుణ్‌కుమార్ (డీలింగ్ అసిస్టెంట్-క్యాష్)లను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పౌరసఫరాలసంస్థ మేనేజింగ్ డైరక్టర్-వైస్‌చైర్మన్ వీరప్యాండన్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. అంతర్గత ఆడిట్‌లో బయటపడ్డ నిధుల దుర్వినియోగానికి సంబందించి వీరిపై ఈ వేటు పడింది. జిల్లా పౌరసరఫరాసంస్థ మేనేజర్ పద్మను సోమవారం రాత్రి విధుల నుండి తప్పించి రాష్ట్ర పౌరసరఫరాసంస్థ కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాలని ఆదేశించగా పక్కరోజే ఆమెపై సస్పెన్షన్ వేటు పడడం గమనార్హం.

**అక్షరాలా రూ. 29,78,28,804 కోట్ల నిధులు దుర్వినియోగం**

జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలోని అకౌంట్‌సెక్షన్ వేదికగా జరిగిన ఈ స్కామ్‌లో అక్షరాలా రూ. 29,78,28,804 రూపాయలు పక్కదారిపట్టినట్లు అధికారికంగా నిర్దారించడం గమనార్హం. టి.సునీల్‌కుమార్ టీమ్‌లీడర్‌గా గల ఆడిట్‌బృందం రెండువారాల పాటు జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో అంతర్గత ఆడిట్ నిర్వహించింది. 2020-21, 2021-22, 2022-23 (సెప్టెంబర్ వరకు)లకు సంబందించి జరిపిన ఈ ఆడిట్‌లో ఆ మేరకు (రూ. 29.78 కోట్లు) నిధులు పక్కదారి పట్టడం గమనార్హం. ఆడిట్ బృందం ఇచ్చిన నివేదిక మేరకు 2020-21 ఆర్ధిక సంవత్సరంలో 4,26,63,760 రూపాయలు, రూ. 2,25,78,061 రూపాయలు (మొత్తం రూ. 6,52,41,821 రూపాయలు), 2021-22లో 2,59,01,522 రూపాయలు, రూ. 13,11,50072 రూపాయలు ( మొత్తం రూ. 15,70,51,594 రూపాయలు). 2022-23 సెప్టెంబర్ నెల వరకు రూ. 7,55,35,389 రూపాయలు దుర్వినియోగం కావడం గమనార్హం. మొత్తంమీద రూ. 29,78,28,804 రూపాయలు పక్కదారిపట్టినట్లు ఆడిట్‌బృందం తేల్చింది. కాగా ఈ నిదులన్నీ ఆన్‌లైన్ పేమెంట్ల రూపంలో-చెక్కులరూపంలో పక్కదారిపట్టడం గమనార్హం. 01,04,2020 నుండి 30.09.2022 వరకు ఎస్‌బీఐ, యుబీఐల ద్వారా ఈ నిధులు ఇతరుల అకౌంట్లలో జమ అయినట్లు ఆడిట్‌బృందం తేల్చింది. ఇందులో రూ. 6,16,03,118 రూపాయలు కలెక్టరేట్‌లోని ఎస్‌బీఐశాఖ ద్వారా ఆన్‌లైన్ పేమెంట్లు జరిగినట్లు, రూ. 23,62,25,686 రూపాయలు చెక్కులరూపంలో (ఎస్‌బీఐ-యుబీఐ) చెల్లించినట్లు ఆడిట్‌బృందం పేర్కొంది. ఇవన్నీ రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ అధికారుల అనుమతి లేకుండా జరిగినట్లు ఈ అనధికార చెల్లింపులలో డిఎం కార్యాలయంలో డేటాఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సందెపూడి శివకుమార్, స్టేజ్-2 కాంట్రాక్టర్ అయిన సిహెచ్.దయాకర్, జి.ప్రశాంతి, చీపురుపల్లిరాజులతోపాటు శివలావణ్య ఏజెన్సీస్ బాధ్యులుగా ఆడిట్ బృందం నిర్దారించడం గమనార్హం.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలి





**వెంకటాచలం అక్టోబర్ 11 ప్రభాతవార్త** ప్రభుత్వం నిర్దేశించి మెనూ ప్రకారం మద్యాహ్న బోజనం ఉండాలని జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు అధికారులకు సూచించారు.వెంకటాచలం మండలంలో సర్వేపల్లి,తిక్కరప్పాడు,కసుమూరు,గ్రామాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ మండలంలోని సుడి గాలి పర్యటన చేశారు.ముందుగా కసుమూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మద్యాహ్న బోజనంను పరిశీలించారు.అనంతరం విద్యార్దులతో కలిసి బోజనం చేశారు.బోజనంలో ఇబ్బందులు ఉన్నాయని విద్యార్దులు ద్వారా వివరాలు స్వీకరించారు.మెనూ ప్రకారం ఏ రోజు ఏ బోజనం ఇస్తున్నారని అడిగారు.పాఠశాలలో పరిశుభ్రంగా ఉండే విదంగా బోజనం చేసే ప్రాంతములో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఉపాద్యాయలకు సూచించారు.తొలిత పాఠశాల అవరణంలో మనబడి నాడు నేడు కార్యక్రమ క్రింద 1 కోటి,14 లక్షలతో చేపడుతున్న ఆదనపు గదులు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.త్వరితగతిన సమయంలో నిర్మాణాలు పూర్తి చేయాలని అదికారులకు కలెక్టర్ అదేశాలు జారీ చేశారు. కసుమూరు సచివాలయాన్ని తనీఖీ చేశారు.సచివాలయ శిబ్బందికి పలు సూచనలు చేశారు.సమస్యలు లేకుండా పరిష్కరించాలని శిబ్బందికి సూచించారు. మండల ప్రత్యేక అదికారిణి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉషారాణి,తహశీల్దార్ నాగరాజు ఎంపాడివో సుస్మిత రెడ్డి అన్ని శాఖలుదికారులు పాల్గోన్నారు.

**దర్గాలో కలెక్టర్ ప్రత్యేక పూజలు**

కసుమూరు పర్యటనకు వచ్చిన కలెక్టర్ చక్రధర్‌బాబు మంగళవారం మస్తాన్‌వలీ దర్గాను దర్శించారు. దర్గా ముజావర్లు అదికారులు కలెక్టర్‌కు ఘనంగా స్వాగతం పలికారు.దర్గాలో కలెక్టర్‌కు ప్రత్యేక పార్దనాలు నిర్వహించి శాలువతో సన్మానించి తీర్ద ప్రసాదాలు అందజేశారు. కలెక్టర్ మాట్లడుతూ 300 ఏళ్ల చరిత్ర కల్గి మస్తాన్‌వలీ దర్గా రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన పర్యటక కేంద్రం అన్నారు.నలుమూలల నుండి భక్తులుయదర్గాకు వస్తారని అన్ని మతాలకు సంబందించి భక్తులు వచ్చి దర్గాలో ప్రార్దనలు చేయటం జరుగుతుందన్నారు.ఈనెల 22 నుంచి మూడురోజులు పాటు గందోత్స వము నిర్వహిస్తారని,భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అదికారులకు తెలియజేశారు.

# జగనన్న ఇళ్ల నిర్మాణాలపై కలెక్టర్, ఆర్డీవోల అలసత్వం



**కావలి, అక్టోబరు 11 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా కావలి ముసునూరు మెగా జగనన్న లేఅవుట్‌ను ప్రారంభించాలని తాను సంకల్పిస్తుంటే జిల్లా కలెక్టర్, కావలి ఆర్డీవోలు అలసత్వం ప్రదర్శిస్తూ సహకరించడం లేదని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కావలి ముసునూరు జగనన్న మెగా లేఅవుట్‌ను అధికారులతో మంగళవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ తంతు నిర్వహించారు. త్వరితగతిన నాణ్యతా ప్రమాణాలతో జగనన్న ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని తాను పదేపదే చెబుతున్నా అధికారులు స్పందించకపోతే ఎలా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ముసునూరు జగనన్న మెగా లేఅవుట్ ఎంతో పెద్దదన్నారు. అత్యంత ప్రతిష్టాకరంగా ఇక్కడ మెగా లేఅవుట్‌ను రూపొందించామన్నారు. దాదాపు 200 ఎకరాలలో 8 వేల జగనన్న ఇళ్ల నిర్మాణాల్ని చేపడుతున్నామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కాంట్రాక్టర్లకు అధికారులు సహకరించడం లేదన్నారు. ఇళ్ల నిర్మాణాలు నాణ్యతా ప్రమాణాలతో నిర్మిస్తే జగనన్నకు, మాకు మంచి పేరు వస్తుందన్నారు. ఒక్కసారి చెప్పినప్పుడు సకాలంలో ఇళ్ల నిర్మాణాల్ని పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా వుందన్నారు. సమస్యలు వుంటే ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత మీకు లేదా అని మండిపడ్డారు. కావలిపై శ్రద్ధ చూపరు ఎందుకు అంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. పదేపదే చెబుతున్నా అధికారులు ఎందుకు పట్టించుకోరని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మీన మేషాలు లెక్కపెట్టకుండా జగనన్న మెగా లేఅవుట్ లక్ష్యాల్ని ఛేదించి ముఖ్యమంత్రికి మంచిపేరు తేవాలన్నారు.ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, హౌసింగ్, పోలీస్ అధికారులు, కాంట్రాక్టర్లు, నేతలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సహకరించండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** పర్యావరణ రక్షణ చట్టం అమలులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఫ్లెక్సీల తయారీ వినియోగం పూర్తి స్థాయిలో నిషేదిస్తున్నట్లు కమిషనర్ హరిత వెల్లడించారు. కార్యాలయం సమావేశ మందిరంలో నగరవ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీ, సైన్ బోర్డ్ తయారీదారులతో సమావేశాన్ని మంగళవారం నిర్వహించి ప్రభుత్వ మార్గదర్శకాలను వారికి సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవో నెంబరు 65 ద్వారా పర్యావరణం, అడవులు, సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం వారు 22.09.22, ఎపి గెజిట్ నెం.1320, రాష్ట్ర పర్యావరణ చట్టం 1986 ప్రకారంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది నవంబరు 1వ తేది నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేదించారని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఏ వ్యక్తి ప్లాస్టిక్, ఫ్లెక్సీ మెటీరియల్ తయారీ, దిగుమతి, బ్యానర్ల ముద్రణ, వినియోగం, రవాణా, ప్రదర్శనలపై పూర్తి నిషేదం అమలులోకి వస్తుందని వివరించారు. కార్పొరేషన్ పరిధిలోని ఆరోగ్య అధికారులు, నగరపాలక సంస్థ కమిషనర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సచివాలయం శానిటరీ కార్యదర్శులతో ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించి చట్టాన్ని అతిక్రమించిన వారిపై పర్యావరణ రక్షణ చట్టం 1986 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. దానితో పాటు ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, సైన్‌బోర్డులు స్వచ్ఛంధంగా తొలగించుకోవాలని, వ్యాపార ప్రచార నిమిత్తం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్తు తరాల మనుగడకై చేస్తున్న అత్యున్నత కార్యక్రమాన్ని ప్రజలంతా బాధ్యతగా భావించి సహకరించాలని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్విరాన్‌వమెంటల్ ఇంజనీర్ రాజశేఖర్, ఆరోగ్య శాఖాధికారి, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయు చేతులోనే




**పొదలకూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త:** పాఠశాల స్థాయి విద్యార్థులను ఉన్నత లక్ష్యాలవైపు నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యా యులపైనే ఆధారపడి ఉంటుందని పొదలకూరు ఎంఇఒ జి సుధీ ర్‌బాబు పేర్కొన్నారు. ఎస్‌సిఇఆర్‌డి సమగ్రశిక్ష అభియాన్ మరియు గేమ్ అనే సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న వ్యవస్థాపక మనస్తత్వ అబివృద్ధి కార్యక్రమం రెండు రోజుల శిక్షణా శిబిరాన్ని మంగళవారం స్థానిక పొదలకూరు బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సైదాపురం, కలువాయి, రాపూరు, చేజర్ల, పొదలకూరు మండలాలకు చెందిన సుమారు 45 మంది 9 వ తరగతి బోదించే ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న ఎంఇఒ సుదీర్‌బాబు మాట్లాడుతు విద్యార్థి దశ నుండే ఆర్థిక అక్షరాస్యత నైపుణ్యాలను విద్యార్థులు పెంపొందించుకోవాలని అందుకు అణగుణంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కిష్టయ్య, నరేంద్ర, ప్రవీణ్, శ్రీహరి, తదితరులు పాల్గోన్నారు.

## సర్పంచ్‌లను బిచ్చగాళ్ళుగా చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**కోవూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయితీలు మున్సిపాల్టీలు, అభివృద్ధి పథంలో పయనించేందుకు పంపిణి చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి వాడుకోవడం దారుణమని టిడిపి జిల్లా ప్రధానకార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కేంద్రం నిధులు దారి మళ్లించిన ముఖ్యమంత్రి వికేంద్రకరణ గురించి మాట్లాడడం దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం ద్వారా 12 వేల కోట్ల రూపాయాలు నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటిని వాడుకొని సర్పంచ్‌లను బిచ్చగాళ్ళగా మార్చిందని అన్నారు. ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి అమరావతి రాజధానికి మద్దతు పలికి ప్రస్తుతం ముఖ్యమంత్రి కాగానే వికేంద్రీకరణ పేరుతో వంతపాడడం సరైనది కాదని అన్నారు. మూడు రాజధానుల పేరిట ఆప్రాంత ప్రజల్ని రెచ్చగోట్టే విధంగా వైసిపి మంత్రులు మాట్లాడడం ఎంతవరకు సమంజిసమని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం సర్పంచ్‌ల గౌరవం పెంచితే వైసిపి ప్రభుత్వం వారిని బిచ్చగాళ్ళుగా మార్చిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దారి మళ్ళించిన నిధులను సర్పంచ్ ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్‌బాబు, మురళీకృష్ణారెడ్డి, రామారావు, రవికుమార్, వాగిద్, ఆదిశేషయ్య, పెద్ద సంఖ్యలో నాయకులు పాల్గోన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**కావలి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, ఇక సహించేది లేదని కావలి పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం నేతలు హెచ్చరికలు చేశారు. కావలి పట్టణంలోని విశ్వసభ భవన్‌లో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కావలి పట్టణ, మండల విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పడుగుపాటి సుబ్బనాచారి, ప్రధాన కార్యదర్శి తల్లం నరేంద్రాచారి, పుత్తూరు సుధాచారి, శ్రీనివాసాచారి, కోటిలింగాచారి, రమేష్, నాగార్జున, మునగంటి బ్రహ్మానందాచారి, జగ్గయ్య ఆచారి, వేణు ఆచారి, బాల బ్రహ్మాచారిలు మాట్లాడారు. రెండు రోజుల క్రితం ఉదయగిరి నుంచి అగర సుబ్రమణ్యం, మరి కొంత మంది వ్యక్తులు తమ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట శేషయ్యపై చేసిన అసత్య ఆరోపణలు తీవ్ర స్థాయిలో ఖండిస్తున్నామన్నారు. ఆరోపణలు చేసిన వారికి దమ్ము, ధైర్యం వుంటే నెల్లూరుకు కానీ కావలికి కానీ వస్తే ఎవరు ఎంత మద్దతు వుందో తేలుస్తామన్నారు. 2021 సంవత్సరం సెప్టెంబరు 19వ తేది జిల్లాలోని అన్ని మండలాల కమిటీల్ని రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ చేవూరి రామస్వామి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి శ్రీకాంత్ ఆచారిలు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా వెంకట శేషయ్య ఎంపికయ్యారన్నారు. ఆయన అన్ని మండలాలు, గ్రామాలు పర్యటించి విశ్వబ్రాహ్మణల సాధకబాధలు తెలుసుకున్నారన్నారు. సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడుతున్నారన్నారు. అటువంటి నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చట్టపరంగా చర్యలు చేపడతామని హెచ్చరికలు చేశారు.

## సేవా కార్యక్రమాలకే ప్రాధాన్యత



**కందుకూరు, అక్టోబర్11, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకే అధిక ప్రాధాన్యత ఇస్తానని నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ అన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని చెప్పారు. కంద కూరు మండలం నరిశెట్టివారిపాలెంలో పక్షవాతంతో నడవడానికి ఇబ్బంది పడుతున్న టిడిపి సానుభూతి పరుడు దావులూరి శ్రీనివాసులుకి రాజేష్ సొంతంగా ట్రైసైకిల్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, వారి కుటుంబసభ్యులు ఎవరైనా ఇబ్బంది పడుతుంటే తాను సహాయం చేయడానికి వెనకాడబోనని స్పష్టం చేశారు. అలాగే విద్యా, వైద్యం, అనారోగ్యం కారణాలతో ఇబ్బంది పడుతున్న పార్టీ వారిని ఆదుకుంటానని చెప్పారు. పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు కూడా తాను హాజరై అధికారం లోకి వచ్చేందుకు తనవంతు సహకరిస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఉలవపాడు మండలం బెల్లంకొండ వెంకయ్య కుమారుడి వివాహ కార్యక్రమానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల టిడిపి నేతలతో పాటు వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు హాజరైయ్యారు.

## జీవిత బీమా ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి




**కావలి, అక్టోబరు 11 ప్రభాతవార్త:** జీవిత బీమా ఏజెంట్ల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాలుగు రోజుల పాటు ఏజెంట్లు పనులు చేయకుండా విశ్రాంతి దినములుగా ప్రకటించినట్లు లియాఫి జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు తెలిపారు. కావలి జీవితబీమా సంస్థ కార్యాలయం వద్ద మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కావలి జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11 నుంచి 14వ తేది వరకు ఏజెంట్లు ఎటువంటి కార్యక్రమాలు చేయకుండా నిరసనలు వ్యక్తం చేయాలన్నారు. ఏజెంట్ల వ్యవస్థ చాలా క్లిష్ట పరిస్థితుల్లో వుందన్నారు. ఈ సమస్యను పరిష్కరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. ఏజెంట్లు అందరూ ఈ నాలుగు రోజుల పాటు ఏజెంట్ల నిరసన విశ్రాంతి దినముల కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఏజెంట్ల సత్తాని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు.

## మున్సిపాలిటీలో వందశాతం పన్నులు వసూలు చేయాలి



**కందుకూరు, అక్టోబర్11, ప్రభాతవార్త:** పురపాలక సంఘంలో వివిధ రూపాల్లో వచ్చే పన్నులు సిబ్బంది వందశాతం వసూలు చేయాల్సిందేనని మున్సిపల్ కమీషనర్ మనోహర్ కోరారు. మంగళవారం కార్యాలయంలో వసూళ్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నీటి, ఇంటి, ఖాళీస్థలాలు పన్నులు వసూలు చేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి తిరిగి ఆధార్ నెంబర్లు సేకరించి అనుసందానం చేయాలని చెప్పారు. అనంతరం రైతుబజారును పరిశీలించారు. పాత కూరగాయలమార్కెట్ ప్రాంతాన్ని ఆయన పబ్లిక్ హెల్త్ డిఈతో కలిసి పరిశీలించడం జరిగింది. మరోవైపు పట్టణంలో నిషేదంవహించిన ప్లాస్టిక్ విక్రయించే దుకాణాలపై సిబ్బంది దాడులు నిర్వహించారు. కేసు నమోదు చేశారు. క్యారీ బ్యాగ్‌లు, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అమ్మినా, కొనినా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

## మెడికల్ రీఎంబర్స్‌మెంట్ కాలపరిమితి పెంపుపై హర్షం

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబందించిన మెడికల్ రీఎంబర్స్‌మెంట్ కాలపరిమితిన 2023 మార్చి 31 వరకు పెంచడాన్ని ఏపిజేఏసీ అమరావతి శాఖ ప్రతినిధులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూలై 31తో ముగిసిన మెడికల్ రీఎంబర్స్‌మెంట్ కాలపరిమితిని మరో ఏడాది పెంచడం ఏపిఆర్ఎస్ఏ-ఏపిజేఏసీ అమరావతి సాధించిన ఘనతగా పేర్కొన్న జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అల్లంపాటి పెంచలరెడ్డి-వె.చెంచురామయ్యలు ఇందుకు తమ రాష్ట్ర ప్రతినిధులకు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం



**నెల్లూరురూరల్, అక్టోబరు11 ప్రభాతవార్త:** రూరల్లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం 25వడివిజన్ బుజబుజనెల్లూరు సమతానగర్ నుండి కొనసాగించారు. ప్రజలు వివిద సమస్యలను ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కోటంరెడ్డి హామి ఇచ్చారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న అంశంపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద, బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్రంలో వైకాపా ఆధ్వర్యంలో కొనసాగుతోన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహిళల అండ ముఖ్యమంత్రికి పుష్కలంగా ఉందన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. లబ్దిదారులకు ఓటియస్ పట్టాలను అందించారు. స్థానిక డివిజన్ ఇన్‌ఛార్జ్ బద్దెపూడి నరసింహగిరి, నాయకులు నరేష్, శేషు, రాము, హరినాయుడు తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణలో కీళ్ళ వ్యాధుల వైద్యశిబిరం




**నెల్లూరురూరల్, అక్టోబరు11 ప్రభాతవార్త:** రూరల్ పరిధిలోని నారాయణ వైద్య కళాశాలలో ఎముకలు, కీళ్ళ వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నామని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాదరెడ్డి తెలిపారు. మంగళవారం హాస్పటల్‌లోని తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 12వతేదీ నుండి అక్టోబరు నెల 22వ తేదీ వరకూ ఈవైద్యశిబిరం కొనసాగుతుందన్నారు. సంప్రదింపులతో పాటూ ఎక్స్‌రే ఉచితమని, వైద్యులు సూచించిన వారికి రూ.1200 విలువ చేసే పరీక్షలు రూ.499లకే అందిస్తున్నామన్నారు. శస్త్రచికిత్సలు అవసరమైన వారికి 25శాతం రాయితీ ఉంటుందన్నారు. ఇహెచ్ఎస్‌లో ఉచిత చికిత్సలు నిర్వహిస్తామన్నారు. నారాయణ ఎముకల విభాధిపతి డాక్టర్ బిజూ రవీంద్రన్ ఈసందర్భంగా మాట్లాడుతూ, కీళ్ళ సమస్యలు కణజాలానికి సంబంధించి వివిద రకాలుగా ఉంటాయన్నారు. వ్యాధిని ముందుగా గుర్తించడం ద్వారా నివారణ సులభసాధ్యమన్నారు. కీళ్ళ వ్యాధుల కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటూ అనుభవజ్ఞులైన వైద్యబృందం అందుబాటులో ఉందన్నారు. ప్రజలు తమ సేవలను సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. సంప్రదింపుల కోసం 7331170063కు కాల్ చేయాలని కోరారు. ఈసమావేశంలో జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్లు డాక్టర్ హరికృష్ణారెడ్డి, డాక్టర్ అన్వేష్, డాక్టర్ జాకీర్‌హుస్సేన్, డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి, డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, ఎజియం భాస్కర్‌రెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## ఈకేవైసీకి ఈనెల 14 తుదిగడువు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 11 ప్రభాతవార్త** జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటలు సాగుచేసే రైతులందరూ ఈ-క్రాప్ నమోదుతోపాటు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని జిల్లా వ్యవ సాయశాఖ జాయింట్ డైరక్టర్ సుధాకర్‌రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖరీప్-2022లో జిల్లావ్యాప్తంగా 1,82,000 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు సాగుచేయడం జరిగిందన్న ఆయన ఇందులో ఇప్పటివరకు 99.5 శాతం ఈ-క్రాప్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఇక పంటలు సాగుచేసిన రైతులు పంటలభీమా పొందాలన్నా..పండించిన పంటను ప్రభుత్వానికి గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలన్నా..ఈకేవైసీ (వేలిముద్ర) తప్పనిసరన్న జేడీ ఇందుకు ఈనెల 14వ తేదీ చివరి గడవన్నారు. గడువు పూర్తయిన తర్వాత ఈనెల 17న ఈకేవైసీ చేయించిన రైతుల జాబితాను ప్రకటిస్తామన్న సుధాకర్‌రాజు ప్రభుత్వ పథకాలు పొందాలంటే ఈకేవైసీ చేయించుకోవడం తప్పనిసరన్నారు.

## రైతుల అభివృద్ధి ఎల్లవేళల కృషిచేస్తాం



**ఉలవపాడు, అక్టోబరు 11, ప్రభాతవార్త :** రైతు స్ఫూర్తి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ నూతన బోర్డు ఆఫ్ డైరక్టర్‌గా వై.వనజకుమారి, కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా వై.బాలచంద్ర నియామకం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈఓ వై.బాలచంద్ర మాట్లాడుతూ కంపెనీకి కృతజ్ఞతలు తెలుపుతూ నాకు అప్పగించిన బాధ్యతలను త్రికరణ శుద్దిగా పాటిస్తూ రైతు ఉత్పత్తి కేంద్రంతో పాటు రైతుల అభివృద్దికై ఎల్లవేళలా కృషిచేస్తూ అభివృద్ది పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.



## వచ్చేనెల 7వ తేదీ వరకు ఓటర్ల నమోదుకు దరఖాస్తులు స్వీకరణ

**ఉలవపాడు, అక్టోబరు 11, ప్రభాతవార్త:** నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల నమోదు కార్యక్రమం ఈనెల 1నుండి వచ్చేనెల 7వతేదీ వరకు జరుగుతుంది. అప్లికేషన్‌లు తహశీల్దార్ వారి కార్యాలయం ఉలవపాడు నందు సీనియర్ సహాయకులకు అందజేయాల్సిందిగా తెలియజేశారు.

## పీసీ, పీఎన్‌డీసీ యాక్టులపై అవగాహన



**ఉలవపాడు, అక్టోబరు 11, ప్రభాతవార్త :** కరేడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోన్ని అన్ని సచివాలయం పరిధిలో ఉన్న గవర్నమెంట్ హైస్కూల్‌లలో, కాలేజీలలో, కేజీబీవీ హైస్కూల్‌లలో, ఎస్టీ హాస్టల్‌లలో మంగళవారం పీసీ, పీఎన్‌డీసీ యాక్ట్ అమలు గురించి ప్రతి ఆడపిల్లలకు డాక్టర్ టి.రమ్యశ్రీ అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రమ్యశ్రీ కరేడు పోర్లు గట్టు సంఘం పరిధిలో ఉన్న కేజీబీవీ హాస్టల్‌లో ఆడపిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది. ఉలవపాడు హైస్కూల్‌లలో అలాగే జూనియర్ కాలేజీలలో, రామకృష్ణాపురం ఉన్న ఎస్టీ ఆశ్రమ పాఠశాలలో వీరందరికి కూడా పీసీ, పీఎన్‌డీసీటీ గురించి ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వి.సీతారాములు, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీఎస్‌ఎం డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ వేడుకలు



**ఉలవపాడు, అక్టోబరు 11, ప్రభాతవార్త :** జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ఉమెన్‌డవలప్‌మెంట్ సెల్, కౌన్సిలింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గర్భస్థ దశ నుండే ఆడ బిడ్డలు అనేక వివక్షతలకు గురవుతున్నారని, వాటిని రూపు మాపడానికి అందరూ కృషిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆడ బిడ్డలు అందరూ చక్కగా చదువుకుని అన్ని రంగాల్లో పురుషులకు ధీటుగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరేడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం, ఏఎన్ఎం సులోచన, ఇతర సిబ్బంది పాల్గొని లింగ నిర్ధారణ పరీక్షల గురించి, ప్రభుత్వ చట్టాలు, కఠిన శిక్షల గురించి అవగాహన కల్పించారు. గర్భంలోనే ఆడ శిశువులను హతమర్చాడం మహాపాపమని వీటిని అరికట్టడానికి ప్రభుత్వాలే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వేగంగా క్రిస్టియన్ స్మశానవాటిక పూర్తి



**నెల్లూరురూరల్, అక్టోబరు11 ప్రభాతవార్త:** రూరల్ పరిధిలోని 12వ డివిజన్ స్థానిక అల్లీపురంలో నిర్మిస్తోన్న క్రిస్టియన్ స్మశాన వాటిక పనులను నాణ్యతాప్రమాణాలతో వేగంగా పూర్తిచేయాలని నగరపాలకసంస్థ మేయర్ పోట్లూరి స్రవంతి తెలిపారు. మంగళవారం ఆయా పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని వసతులతో సౌకర్యవంతంగా స్మశానవాటికను నిర్మించాలని ఆదేశించారు. కార్పోరేటర్లు రామ్మోహన్, నాగరాజు, సెంట్రల్‌బ్యాంక్ మాజీ డైరెక్టర్ కోడూరు కమలాకరరెడ్డి తదిరత అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికల అభివృద్ధికి విద్యే ప్రధానం




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 11 ప్రభాతవార్త** బాలికల అభివృద్ధికి విద్యే ప్రధానమని చదు వు-ధైర్యం వుంటే జీవితంలో సాధించనిది ఏదీ లేదని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ మాదవి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులోని కస్తూరి దేవి స్కూల్లో కేంద్ర సమాచార ప్రసార మంత్రి త్వశాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదవి మాట్లాడుతూ బాలికల అభివృద్ధికి విద్యను మించిన మార్గం లేదన్నారు. ఈ నేపథ్యంలో బాలికలు విద్యావంతులై జీవితంలో సాధికారతను సాధించి ఉన్నతస్థాయికి చేరు కోవాలన్నారు. చదువుకున్న ఆడపిల్లలకు నేడు అనేక అవకాశాలు వున్నాయన్న ఆమె అంతకుమించిన భద్ర తను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయన్నారు. చిన్నవయస్సులో పెళ్ళి అనేది ఆడపిల్లల భవిష్యత్తును అంధ కారంలోకి నెడుతుందన్న మాదవి ఇటువంటి సామాజికరుగ్మతలను అరికట్టేందుకు అమ్మాయిలు ధైర్యంగా ముందుకురావాలన్నారు. ఆడపిల్లలకు తాము అండగా వుంటామన్న జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ ఎలాం టి సమస్యలనైనా ఎదుర్కొనేలా ఆడపిల్లలు ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ నెల్లూరు-ప్రకాశంజిల్లాల క్షేత్రప్రచార అధికారి పరవస్తు నాగసాయిసనూరి మాట్లా డుతూ బాలికలు చక్కగా చదువుకొని సాధికారతను సాదించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలుచేస్తోందన్నారు. బేటీబచావ్-బేటీపడావ్, సుకన్య సమృద్ధియోజన పథకాల ప్రధాన ఉద్దేశం అదేన్న ఆయన చదువుకొని మంచి మార్కులు తెచ్చుకున్న ఆడపిల్లలకు కేంద్ర పథకాలు అండగా వుంటాయన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు (11వ తేదీ) కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటుచేశామన్న ఆయన బాలికలు విద్యావంతులై ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అడ్వకే ట్ రమాదేవి, ఆంధ్రప్రదేశ్ వర్కిం గ్ జర్నలి స్టు రాష్ట్రకార్యదర్శి జయప్రకాష్‌లు మాట్లాడుతూ సమాజం ఇంతగా అభివృద్ధి చెందుతున్న ప్పటికీ ఇంకనూ ఆడపిల్లలపై వివక్షత కొనసాగు తుండడం దారుణమన్నారు. ఈ నేపథ్యంలో ఆడపిల్లలు ధైర్యంగా వుం డాలని ..టీనేజ్‌లో ఎదుర య్యే అన్ని సమస్యలను ధీటుగా ఎదుర్కో వాలన్నారు. అలాగే చదువుకొని కేంద్రరాష్ట్ర ప్రభు త్వాలు అమ లుచేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## ఎన్నూరు భాస్కర్‌రావుని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, అక్టోబరు 11 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చింతలపాళెం గ్రామానికి చెందిన ఎన్నూరు భాస్కర్‌రావుకు తలలో రక్తం గడ్డ కట్టడంతో నెల్లూరు జయభారత్ వైద్యశాలలో చికిత్స పొందు తున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ మాలేపాటి సుబ్బానాయుడు మంగళవారం వైద్యశాలకు వెళ్లి భాస్కర్‌రావుని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశారు. మాలేపాటి వెంటభాస్కర్‌రావు కుటుంబ సభ్యులు ఎన్నూరు పార్వతి, మస్తాన్, మహేష్, పేముల బాబురావు తదితరులు వున్నారు.

## ఎన్టీఆర్ కుటుంబాన్ని విమర్శించే అర్హత నీకు లేదు



**నెల్లూరు అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం** ఎన్టీఆర్ కుమారులు, కుమార్తెలు నీలాగా అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని వారిని విమర్శించే స్థాయి, అర్హత నీకు లేదని నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌ని, తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ బిడ్డలు అన్ని రంగాల్లోనూ స్థిరపడి ఉన్నారని, బాలయ్యబాబు రాజకీయ రంగంతోపాటు క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారన్నారు. బాలకృష్ణ నుంచి ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరూ గొప్పవాళ్ళేనని నీలాగా చిల్లర వేషాలు, చిల్లర చేష్టాలు వాళ్ళ దగ్గర లేవన్నారు. అనీల్ త్వరలోనే రాజకీయంగా ప్రజలే నీకు సమాధి కట్టబోతున్నారని పేర్కొన్నారు. త్వరలోనే మీ పార్టీ భూస్థాపితం కాబోతోందని దానిని సీఎం అయిన జగన్‌కి సూచనలు, సలహాలు ఇచ్చుకోమని మా పార్టీ గురించి మాట్లాడాల్సిన అవరసం నీకు లేదన్నారు. నీ పార్టీ గురించి జగన్‌కి సూచనలు ఇచ్చే దమ్ము నీకు ఉందా అనిల్ అని ప్రశ్నించాడు. పుడింగి లాగా ఫ్లైఓవర్‌ని త్వరగా పూర్తి చేస్తామని చెప్పిన అనీల్‌కి ట్రాఫిక్ కష్టాలు కనిపించడం లేదాని ఆరోపించారు. తమ ప్రభుత్వంలోనే పూర్తి చేసిన ఎన్టీఆర్ హౌసింగ్‌ను లబ్దిదారులకు ఇవ్వలేని అసమర్థుడు నగర ఎమ్మెల్యేని విమర్శించారు. పార్కులన్నీ తాము పూర్తి చేస్తే వాటిని పబ్లిసిటీ అనీల్ వాడుకుంటున్నారన్నారు. పెన్నానదిలో ఉండే వంద కోట్ల ఇసుకను మాయం చేసిని అవినీతిపరుడు అనిల్ అంటూ శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు. అనీల్‌కు ఎందుకు ఓట్లు వేశామాని బాధపడు తున్నారని, నగరాన్ని అభివృద్ధి చేస్తున్న పొంగూరు.నారాయణకు ఎందుకు ఓట్లు వేసి గెలిపించుకోలేక పోయామాని ప్రజలు పశ్చాతాప పడుతున్నారని పేర్కొన్నారు.ఆర్భాటంగా ప్రారంభించిన నెల్లూరు బ్యారేజిని మర్నాడే మూసేశారని, ప్రజలను మోసం చేసేందుకే బ్యారేజీని ప్రారంభించారని ఆయన తెలిపారు. అనిల్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని, పెన్నా వారధిని ప్రారంభించానని ప్రగల్భాలు పలుకుతున్న అనిల్ అక్కడ వాహన రాకపోకలు ఎందుకు జరగడం లేదని కోటంరెడ్డి ప్రశ్నించారు. బార్ల ఓనర్ల దగ్గర నుంచి నాలుగుకోట్లు దండుకున్నాడని కోటంరెడ్డి ఆరోపించారు. మద్యాన్ని అధిక ధరలకు అమ్ముకొమ్మని బార్ ఓనర్లకు అనిల్ చెప్పాడని అందుకోసమే నాలుగుకోట్లు కమిషన్ తీసుకున్నాడని వెల్లడించారు. దాన్ని నిరూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని కోటంరెడ్డి తెలిపారు. దగ్గరలోనే ఎమ్మెల్యే అనిల్ మాజీ ఎమ్మెల్యే కానున్నాడని శ్రీనివాసులురెడ్డి జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ పిట్టి.సత్య నాగేశ్వరరావు, కప్పిర.శ్రీనివాసులు, కువ్వారపు.బాలాజీ, మొయినుద్దీన్, ప్రశాంత్, ఖాదర్‌బాష, ఆకుల.హనుమంతురావు, అజయ్, సుభాన్‌భాష తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన రైతాంగ ఆదాయం పెంచేందుకు కలెక్షన్ సెంటర్లు



**జలదంకి, అక్టోబర్11, ప్రభాతవార్త:** ఉద్యానవన రైతాంగానికి కష్టానిక తగ్గ ప్రతిఫలం అందడంలేదన్న ఉద్దేశ్యంతో కలెక్షన్ సెంటర్లు నెలకొల్పి వారి ఉత్పత్తులకు గిట్టుబాటుధర కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర భ్రుత్వం కలెక్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని ఉద్యానవన రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలకేంద్రమైన జలదంకిలో నిర్మాణంలో వున్న ఉద్యా న వన కలెక్షన్ సెంటర్‌ను మంగళవారం ఆయన పరిశీలించారు. బిల్డింగ్ కట్టడం నాణ్యతా ప్రమాణాలు పక్కాగా చేపట్టాలని ఆదేశించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా మండల ఉత్పత్తిదారుల సంఘ డైరెక్టర్లు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఉద్యానవన రైతాంగం తమ ఉత్పత్తులను నిల్వ వుంచు కునేందుకు అవకాశంలేదని మార్కెట్‌కు తర లించిన సందర్భంలో గిట్టుబాటు ధరలేకపోతే తిరిగి ఇంటికి తెచ్చుకొనే స్తితి లేదన్నారు దీనివల్ల ధర వున్నా లేకపోయినా ఎంతకో అంతకు తెగనమ్ముకోవడం లేదా వాటిని నేలపాలు చేయడమో జరుగుతుందని ఫలితంగా వారు నిరాశ నిస్పృహలకు లోనై కృంగిపోవడం మనం చూ స్తున్నామన్నారు. ఇకనుంచి అలా జరగకుండా వారికి ఆదాయం పెంచేందుకు రైతుబరోసా కేంద్రాల పరిధిలో కలెక్షన్ సెంటర్‌లను నెలకొల్పి అక్కడే పాకిం గ్‌తోపాటు నిల్వ వసతి కల్పిస్తే సంబందిత ఏజన్సీలవారు వచ్చి మార్కెటింగ్ చేసే అవకాశం వుంటుందని ఆయనవి వరించారు. కావున రైతులు ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని అవగాహన కలిగి పం డ్లు, కూరగాయల మార్కెటింగ్ మెళుకవల విషయంలో నైపుణ్యం పెంచుకోవాలనిసూచించారు. ఎ.పి.ఎం.ఐ.పి ప్రాజెక్టుడైరెక్టర్ శ్రీనివాసు లు, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, మండల అదికారి ఎస్.కె షహీల్, మండల ఉత్పత్తిదారుల సంఘ ప్రసిడెంట్ కృష్ణారెడ్డి ,సి.ఇ.ఒ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మెరుగైన సేవలందించండి



**జలదంకి, అక్టోబర్11, ప్రభాతవార్త:** సచివాలయాల పరిధిలో అర్జీదారులకు మెరుగైన సేవలందించేందుకు పాటుపడాలని మండలాధ్యక్షుడు గోచిపాతల వెంకటరమణ య్య సూచించాడు. మంగళవారం స్తానిక ఒకటి ,రెండు సచివాలయాలను ఆయన తనిఖీచేశారు. ఈసందర్భంగా సిబ్బందితో మాట్లాడారు. సమస్యలపై ఆరాతీశారు. సిబ్బంది పనితీరును అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యల సత్వరపరిష్కారినికి సచివాలయ వ్యవస్తను ఏర్పాటు చేసి తద్వారా గ్రామస్వరాజ్యాన్ని తీసుకురావలన్న దృఢ సంకల్పంతో నూతన భవన వసతితో పాటు అన్ని సౌకర్యాలు కల్పించిందని అన్నారు. ఈఆశయానికనుగుణంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరుతేవాలని అన్నారు. అంతేకాకుండా ప్రజలకు ఒక బరోసా కల్పించాల్సిన భాద్యత మీపై వుందన్నారు కావున విధులలో ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా తగువిధంగా మసులుకోవాలని చెప్పారు.

## యువతను ప్రోత్సహించేందుకు 40 శాతం టికెట్లు



**కోవూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త** రానున ఎన్నికలలో యువతను ప్రోత్స హించేందుకే 40 శాతం టికెట్లు వారికే ఇచ్చేలా పార్టీ జాతీయ అద వ్యక్షులు చంద్రబాబునాయుడు నిర్ణయించుకున్నారని తొలిగా కోవూరు నియోజకవర్గానికి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా ఎంపిక చేయడం జరిగిందని రాష్ట్ర పార్టీ అద వ్యక్షులు కె అచ్చంనాయుడు తెలిపారు. మంగళగిరిలోని టిడిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జిగా బాధ్యతులు చేపట్టనున్న పోలంరెడ్డి దినేష్‌రెడ్డిని అచ్చంనాయుడు కలిసి శాలువా ,బొకే 2తో సత్కరించారు. చంద్రబాబు నమ్మకాని న్ని వమ్ము చేయకుండా కోవూరు గెలిచిరావాలని ఆకాంక్షించారు. ప్రజల పక్షం పోరాటం చేసి తండ్రి తోడ్పాటుతో ప్రజా ఉద్యమంలో ముందుకు సాగాలని సూచించారు.

## మొక్కలు పెంచడం సామాజిక భాద్యత

**బుచ్చి అక్టోబర్ 11 ప్రభాతవార్త** మండలంలోని దామరమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూనియన్ బ్యాంకు మేనేజర్ సుధాకర్ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాబోయే విజిలెన్స వారోత్సవాలను పురస్కరించుకొని విద్యార్దులలో సామాజిక చైతన్యం తీసుకొని రావడంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం సుధాకర్, ఆంగ్ల ఉపాధ్యాయులు కృపాల్, చెన్నయ్య యువనాయకులు ప్రవీణ్ బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కావలిలో పవర్‌స్టార్ పవనిజం వేడుకలు



**కావలి, అక్టోబర్ 11 ప్రభాతవార్త** కావలి పట్టణంలో పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం పవనిజం వేడుకలు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగాయి. కావలి రెడ్‌క్రాస్ రక్త నిధిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కేక్‌ను కట్ చేశారు. ట్రంకురోడ్డులో బైక్ ర్యాలీ చేపట్టారు. ఓవర్ బ్రిడ్జి సెంటర్‌లో పవన్‌కళ్యాణ్ కటౌట్‌కు పాలాభిషేకం చేశారు. పవన్‌కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. రానున్న ఎన్నికలలో పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు అందరు పాటుపడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కావలి జనసేన అధ్యక్షులు పొబ్బా సా యివిట్టల్, ఉపాధ్యక్షులు గద్దె నాగార్జున, బెల్లంకొండ మస్తాన్, రూరల్ అధ్యక్షులు గూడుపల్లి వెంకయ్య, జనసేన నాయకులు, జనసైనికులు, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

## విద్యార్థినులు హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి



**కావలి, అక్టోబరు 11 ప్రభాతవార్త** విద్యార్థినులు హక్కులపై అవగాహన పెంపొందించుకుంటూ అప్రమత్తంగా నడుచుకుంటూ అనుకున్న లక్ష్యాలు సాధించాలని కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, విశ్రాంత ప్రధానో పాధ్యాయిని చాకలకొండ శారద తెలిపారు. కావలి నార్తు జనతాపేటలోని ఆంధ్రకేసరి మున్సిపల్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గర్భస్త శిశువు నుండి భూగర్భం చేరే దాకా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు ఎలా జరుగుతున్నాయో అన్న విషయాలపై ఆమె అవగాహన కల్పించారు. సమాజంలో బాలికలు అప్రమత్తంగా వుండకపోతే సమస్యల్లో చిక్కుకోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరికలు చేశారు. నాటి బాల్య వివాహాలపై వివరించారు. చట్టాలు వచ్చినంత మాత్రాన ప్రయోజనం లేదని అమలుకు చర్యలు చేపట్టిన నాడే ఆ చట్టాల సార్ధకత వుంటుందన్నారు. హక్కుల కోసం పోరాడుతూ బాధ్యతలకు నిలబడాలన్నారు. అభద్రతా భావం వీడి ఆత్మవిశ్వాసం, ఆత్మస్థైర్యం పెం పొందించుకుంటూ పరిస్థితులు ఎదుర్కొనే దిశగా పయనించాలన్నారు. 'ఇది మన సమయం-మన హక్కులు-మన భవిత' అనే నినాదంతో ఈ ఏడాది అంతర్జాతీయ బాలికా దినోత్సవం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, టీచర్లు మురాజ్, అనిల్, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల అంకితభావంతో సేవలందిస్తాం



**చేజర్ల, అక్టోబర్11, ప్రభాతవార్త:** వైద్యంకోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యసేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేస్తామని చిత్తలూరు వైద్యులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ నవీన్‌లు పేర్కొన్నారు. మంగళవారం వారు చిత్తలూరు ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో పేద ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు తాము విధులను చేపట్టడం సంతోషకరంగా ఉందన్నారు. పిహెచ్‌సి పరిధిలోని రోగులకు అవసరమైన అన్ని సేవలను అదిస్తామన్నారు. వ్యాక్సినేషన్ ,అత్యవసర పరిస్థితుల్లో ను రోగులకు అందుబాటులో ఉంటామన్నారు. సిబ్బంది కూడా అంకితభావంతో పనిచేయాలన్నారు.

## రైతులకు ఇకెవైసి తప్పనిసరి

**చేజర్ల, అక్టోబర్11, ప్రభాతవార్త:** రైతులు తమ పంటలకు ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకున్న అనంతరం ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జి.సుధాకర్‌రాజు పేర్కొన్నారు .మంగళవారం ఉదయం ఆయన చేజర్ల మండలం ఆదూరుపల్లి రైతు భరోసాకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ-కాప్ బుకింగ్ ఎలా జరుగుతుంది, గ్రామంలో ఎలాంటి పంటలు సాగులో ఉన్నాయి తదితర విషయాలపై అగ్రికల్చర్ అసిస్టెంట్లతో మాట్లాడారు. అనంతరం ఆర్‌బికెలోని రికార్డులను పరిశీలించారు . జిల్లాలో ఇకెవైసి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. 12వతేదీలోగా ఇకెవైసి కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఆర్‌బికెలోని సమస్యల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ-క్రాప్ బుకింగ్ , ఇకెవైసిల గురించి తగు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో జెడిఎ కార్యాలయ ఎడిఎ నర్సోజిరావ్, చేజర్ల మండల వ్యవసాయాధికారి వి.శశిధర్, విఎఎ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా బార్ల లైసెన్సులు ఇవ్వకూడదు



**నెల్లూరు అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం** నిబంధనలకు విరుద్ధంగా బార్లు, మద్యం దుకాణాలకు లైసెన్సులు ఇవ్వకూడదనిద తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు సాభిర్‌ఖాన్ డిమాండ్ చేశారు. మంగళవారం భక్తవత్సలనగర్‌లో ఉన్న ఎక్సైజ్‌శాఖ సూపరింటెండెంట్‌కి సాభిర్‌ఖాన్ వినతిపత్రాన్ని అందించి ఆ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సాభిర్ మాట్లాడుతూ పొదలకూరు రోడ్డులో సీ9 పేరుతో నూతనంగా ఒక బారుకు లైసెన్సు ఇవ్వడం జరిగిందని, అది పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ఉందన్నారు. 15 రోజుల క్రితం ఈ విషయమై స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందించామని అయినా దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దీనిపై ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా మీరు ఒక ప్రత్యేక అధికారిని నియమించి స్థానిక పరిస్థితులపై అందనితో చర్చించి ఆ బారు అక్కడ అవసరం ఉందా లేదా అనే దానిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఇకనైనా రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి పూజలు, పునస్కారాలు ఆపి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించాలన్నారు. ఆ బారు వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. అధికారులు, ఎమ్మెల్యే సరైన నిర్ణయం తీసుకోకపోతే టీడీపీ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో కనపర్తి .గంగాధర్, ఈదర.శ్రీనివాసులు, మళ్ళీ.సుబ్రమణ్యం, చెంచయ్య, దేవరకొండ.ప్రసాద్, రాజారాజేష్, సత్తర్, రబ్బాని, శేషు, నవీన్, మణికంత, సాజిద్, సంతోష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలి

**కొండాపురం, అక్టోబర్11, ప్రభాతవార్త:** ఓటుకు ఆదార్‌ను అనుసంధానం చేయాల ని ఉదయగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అదికారి వెంకట్రావు అన్నారు మంగళవారంకొండాపురం మండల తహసి ల్దార్ కార్యాలయంలో సిచివాలయ స్తా యి, మండలస్తాయి అదికారులతో సమీ క్షాసమావేశం నిర్వహించి మాట్లాడారు. బిఎల్వోలు ఓటుకు ఆదార్ అనుసందా నంలో జిల్లాలో కొండాపురం మండలం బాగా వెనుకబడి వుందని వారి పనితీరు మార్చుకొని పూర్తి చేయాలని ఆదే శించారు.

## ఘనంగా వైసిపి నేత జన్మదినం

**మనుబోలు, అక్టోబరు 11 ప్రభాతవార్త** మండలంలోని కట్టువపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం వైసిపి నాయకులు, చేగోవీరా ఫౌండేషన్ అధ్యక్షులు గుండాల ఆదినారాయణ జన్మదినాన్ని అభిమానులు నిరాడంబరంగా జరుపుకున్నారు. వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుండాల ఆదినారాయణ సతీమణిని ఎంపిటిసిగా గెలిపించుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఆ గ్రామ వైసిపి యువసేన సభ్యులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా తన జన్మదినాన్ని గుర్తు చేసుకొని కేక్ కట్ చేసిన సభ్యులకు ఆదినారాయణ ధన్యవాదాలు తెలిపారు. గుండాల ఆదినారాయణ తండ్రి, రచయిత గుండాల రాఘవయ్య, సభ్యులు వినోద్, దాసరి పుష్కల్, సాయి, అయ్యప్ప, చంద్రశేఖర్, గోవర్ధన్, ముత్యాలు, పాల్గొన్నారు.


### పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన నల్లూరు చినమాలకొండయ్య తండ్రి బాలయ్య, కావలి, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా గారి సంజాయిషీమేరకు ఈక్రింది నోటీసు ఇవ్వటం అయినది. ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింటు నల్లూరు చినమాలకొండయ్య గారు ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, కావలి గ్రామం, బోగంవారి వీధి కాపురస్థులు అయిన ఇన్నమూరు నాగరత్నమ్మ భర్త వెంకటసత్యం అనువారికి కొనుగోలు నిమిత్తం అడ్వాన్సు పైకము ఇచ్చి అగ్రిమెంటును పొంది ఉన్నారు. నా క్లయింటు సదరు ఆస్థికి సంబంధించి పూర్వపత్రాలు సరిచూసుకొని సదరు ఆస్థిని కొనుగోలు కొరకు అగ్రిమెంటును పొందిఉన్నారు. ఈ షెడ్యూలు ఆస్థికి ఇన్నమూరు నాగరత్నమ్మ భర్త వెంకటసత్యం తప్ప పూర్వపత్రాల ప్రకారం వేరొక వారసులు లేరని, ఎవరికి హక్కులు లేవని నా క్లయింటుకి తెలియజేసి ఉన్నారు.

కావున ఈ క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్థికి సంబంధించి ఎవరికైనా హక్కులు, లావాదేవీలు మరియు ఆక్షేపణలు ఉన్నయడల ఈ దినం నుండి వారం రోజుల లోపల నా క్లయింటుకు సరైన పత్రాల ద్వారా తెలియపరచవలసినది లేనిచో నా క్లయింటు సదరు షెడ్యూల్ ఆస్థిపై ఎవరికి ఎటువంటి హక్కులు, లావాదేవీలు మరియు ఆక్షేపణలు లేవని భావించి సదరు షెడ్యూల్ దాఖలా ఆస్థిని రిజిష్టరు చేయించుకొనగలవాడని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయటం అయినది.

**ఆస్థి షెడ్యూలు**

నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ - కావలి సబ్-రిజిస్ట్రేషన్ ఏరియా, కావలి బిట్-2, గ్రామం కావలి మునిసిపాలిటీ 3వ వార్డు, విష్ణాలయం వీధిలో డోర్ నెం: 3-6-2 గల ఇంటికి సంబంధించిన స్థలము 10 అంకణములు అందులో క్రింది అంతస్థు 10 అంకణములు, మొదటి అంతస్థు11/2 అంకణములు అనగా 80 చదరపు గజముల స్థలము 720 చ॥అ॥ కట్టుబడి క్రింది అంతస్థు 108 చ॥అ॥ కట్టుబడి మొదటి అంతస్థు పాతలాదు మిద్దె దానికి సంబంధించిన బాత్‌రూములు, లెట్రిన్ గల ఆస్థికి హద్దులు.

**తూర్పు** : నల్లూరు చినమాలకొండయ్య సందు, **పడమర**: షరాబు సులోచన గారి ఇల్లు, **ఉత్తరము**: నల్లూరు చినమాలకొండయ్య గారి గోడౌన్, **దక్షిణము**: రోడ్డు

| నా క్లయింటు | ఇట్లు |
|---|---|
| నల్లూరు చినమాలకొండయ్య | కోమరా చక్రపాణి, న్యాయవాది, |
| ఫోన్: 9490761298 | ఫోన్: 9885215194 |


## పారిశుధ్య రిక్షాలు పంపిణీ



**వింజమూరు, అక్టోబర్11, ప్రభాతవార్త:** వింజమూరు మండల పరిధిలోని పలు పంచాయతీలకు పారిశుధ్య రిక్షాలను ఎంపిడిఒ స్వరూపరాణి మంగళవారం పంపిణీ చేశారు. ఆరవీటి కిస్తీపురం 2, బుక్కాపురం 1, చాకలికొండ-2, ఇందిరానగర్ కాలనీ -1 , గుండెమడకల -2, నల్లగొండ్ల -1, కాటేపల్లి -2, ఊటుకూరు -2, రావిపాడు -1, శంఖవరం-2, నందిగుంట -1, వింజమూరు -3 రిక్షాలను పంపిణీ చేశారు. 120ప్లాస్టిక్ టబ్స్ పంచాయతీల వారీగా అందజేశారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో పారిశధ్యం మెరుగుకు పంచాయతీ కార్యదర్శులు పాలకసభ్యుల సహకారంతో కృషి చేయాలన్నారు .చెత్త వేసుకునే రిక్షాల నిర్వహణ పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల వైఎస్‌ఆర్‌సిపి నాయకులు రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, వివిధ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు నిఘా నేత్రాలు

**వింజమూరు, అక్టోబర్11, ప్రభాతవార్త:** వింజమూరు పట్టణంలో నేరాలను నియంత్రించేందుకు నిరంతరం నిఘా నేత్రాలు(సిసికెమెరాలు) పనిచేసే విధంగా కెమెరాలను పలు కూడళ్ళలో కలిగిరి సిఐ సాంబశివరావ్ స్థానిక ఎస్ఐ జంపానికుమార్‌లతో కలిసి ఏర్పాటుకు కృషి చేస్తున్నారు. ఇప్పటికే పోలీస్‌స్టేషన్ ప్రాంతం, ఆర్టీసి బస్టాండ్, బ ంగ్లాసెంటర్ లతోపాటు ఆలయాలు, షాపింగ్‌మాల్స్, అపార్ట్‌మెంట్‌లు నిత్యం జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో నిఘానేత్రాలను ఏర్పాటు చేశారు. వ్యాపార సముదాయాల్లో నేరాల నియంత్రణకు దుకాణాదారులు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సిఐ సాంబశివరావ్ సూచించారు. జిల్లా ఎస్పీ సూచనలు, సలహాల మేరకు నేరాలు, దొంగతనాలు ,అసాంఘిక కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణచివేయాలనే లక్ష్యంతో నిఘా నేత్రాలను మరింతగా ఏర్పాటు చేస్తున్నారన్నారు .ఇప్పటికే ప్రవేటు కళాశాలలు, విద్యాసంస్థల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి ఉనా న్నరన్నారు. ప్రధానంగా ఆకతాయిల ఆగడాలను ఆపేందుకు ఈ కట్టుదిట్టమైన చర్యలను తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కళాశాల విద్యా సంస్థల డైరెక్టర్ కె.వి.రత్నం, వ్యాపారవేత్త విశ్వనాధరెడ్డి, కానిస్టేబుల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో పారదర్శకత తప్పనిసరి



**కోవూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలలో రేషన్ పంపీణి చేస్తున్న ఎండిఒ డ్రైవర్లు పంపీణిలో పారదర్శకత తప్పనిసరిఅని కోవూరు తహసిల్దా ఎం పద్మజా తెలిపారు. తహసిల్దారు కార్యాయలంలో మంగళవారం డీలర్లు, ఎండిఒ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అక్టోబర్ నెల నుండి అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ పాఠశాలలకు బియ్యం, ఇతర వస్తువులను ఎండిఒ డ్రైవర్లు పంపీణి చేయాలన్నారు. పంపీణి విషయంలో ఎటువంటి అలసత్వం గాని, నిర్లక్ష్యంగాని చేయకుండా కార్డు దారులతో గౌరవంగా ఉండాలని అన్నారు. పంపీణి విషయంలో ఎక్కడైనా లోటుపాట్లు వస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని అన్నారు. ప్రభుత్వం ఉద్దేశించిన వేళలు పాటిస్తు సకాలంలో పంపీణి జరగాలని సిఎస్‌డిటి కృష్ణప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ ఇనస్పెక్టర్ రాజేష్ ,సీనియర్ అసిస్టెంట్ శ్రీనాద్, తదితరులున్నారు.

## 100వ రోజుకు చేరిన పవనన్న అన్నంబండి భోజనం



**కావలి, అక్టోబరు 11 ప్రభాతవార్త** డొక్కా సీతమ్మ స్ఫూర్తితో పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఆశయంతో జనసేన నాయకుడు యం.వి.సిద్దు చేపట్టిన్న 'పవనన్న అన్నంబండి' కార్యక్రమం మంగళవారం నాటికి 100వ రోజుకు చేరుకుంది. కావలి ఏరియా వైద్యశాల ఆవరణలో 100వ రోజు వంద మంది పేదలకు భోజనం అందజేశారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి యం.వి.సిద్దు మాట్లాడారు. వంద రోజుల నుండి ప్రతి నిత్యం వంద మందికిపైగా పేదల ఆకలితీరుస్తున్నందుకు ఎంతో సంతోషంగా వుందన్నారు. కావలి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వైద్యం కోసం కావలి వైద్యశాలకు వస్తుంటారన్నారు. వీరంతా కడుపుమాడ్చుకొని ఇళ్లకు వెళ్లడం గమనించానన్నారు. తమ అధినాయకుడు పవన్‌కళ్యాణ్ ఆశయాన్ని నెరవేర్చాలన్న సంకల్పంతో కావలి ఏరియా వైద్యశాల ఆవరణలో పవనన్న అన్నంబండి ద్వారా నిత్యం వంద మందికిపైగా పేదలకు సంపూర్ణ భోజనం అందిస్తూ ఆకలి తీరుస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఉచితంగా భోజనం అందించేంత వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించి పేద ప్రజల ఆకలి తీరుస్తానని హర్షధ్వానాల మధ్య యం.వి.సిద్దు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు, బలిజ సంఘం అధ్యక్షులు, జనసేన సీనియర్ నాయకులు తోట శేషయ్య పది బస్తాల బియ్యం, పది కేజిల కందిపప్పు అందజేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తోట శేషయ్య, రెడ్డి సురేష్, గోపీ, మనోజ్, తోట సాయి, చేవూరు సాయి, కరీం, హరీష్, నవీన్, బ్రహ్మయ్య, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట సంక్షేమం జగనన్న ఆశయం



**సంగం అక్టోబర్ 11 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు గ్రామంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌కుమా ర్‌రెడ్డి గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఇంట సంక్షేమం, అభివృద్దే జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమఫలాలు అందుతున్నాయా లేదా అని ప్రశించారు. ప్రభుత్వం పనితీరుపై ఆరాతీశారు. అనంతరం ఆ యన విలేఖర్లతో మాట్లాడుతు ఆత్మకూరు నియోజకవర్గంలో దాదాపు 88 వేల ఇండ్లు



ఉండగా గడపగడపకు కార్యక్రమం ద్వారా 23 శాతం ఇప్పటికే పూర్తి చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వ్యవ సాయరంగానికి, విద్యారంగానికి, వైద్యరంగానికి పెద్ద పీట వేశారని అన్నారు. రానున్న రోజులలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గడపగడపకు విశేష స్పందన లభిస్తుందని ప్రజలు జగనన్న పాలనపై విశ్వాసం చూపుతున్నారని చెప్పారు .ఈ సందర్భంగా గడప గడపకు మన ప్రభుత్వంపై అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి రావుల లక్ష్మీ ,మండలపార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, తహసిల్దారు జయవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఒ గోపి, కంఠాబత్తిన రఘునాదరెడ్డి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, పగడాల రఘురామయ్య, మానికల చందు, ఫణికుమార్‌రెడ్డి, పట్టాభిరామిరెడ్డి, వంగల్లు సర్పంచ్ రామయ్య, రేబాల వేణుగోపాల్‌రెడ్డి, సీతారామిరెడ్డి, సూరిఅమర్‌నాద్‌రెడ్డి, సూరిమధన్‌మోహన్‌రెడ్డి, ఇఒపిఆర్‌డి అప్పాజి ,సెక్రటరీ రమేష్‌బాబు, సిఐ రవి నాయక్, ఎస్ఐ నాగార్జునరెడ్డి, ట్రాన్స్‌కో ఏఇ విజయ్‌కుమార్, మాజీ జడ్‌పిటిసి ఎం. దేవసహాయం, అగ్రికల్చర్ ఏఇ శ్రీహరి, ఇరిగేషన్ ఏఇ కృష్ణా, హౌసింగ్ ఏఇ ఖరిముల్లా, పిఆర్ఏఇ జయరామిరెడ్డి, వైసిపి నాయ కులు, కార ్యకర్తలు పాల్గోన్నారు.

## కావలి ట్రంకురోడ్డుపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి



**కావలి, అక్టోబరు 11 ప్రభాతవార్త** కావలి పట్టణ ట్రంకురోడ్డుపై ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్, ఆర్అండ్‌బి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ట్రంకురోడ్డులో ట్రాఫిక్ సమస్య బాగా పెరిగిపో యిందన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తోపుడుబండ్ల వారు రోడ్డు మీదే పెడుతున్నారన్నారు. దీంతో వాహనాల రాకపోకలు, ప్రజలకు ఎంతో ఇబ్బందిగా మారిందన్నారు. అంతేకాకుండా ట్రంకురోడ్డులో వున్న డివైడర్ల మధ్య రాకపోకలు సాగించేందుకు ఏర్పాటు చేసిన ఖాళీ స్థలం ఎక్కడెక్కడ అవసరమో వుంచి మిగిలిన చోట గ్యాప్ లేకుండా డివైడర్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రంకురోడ్డుపై ప్రమాదాలు చోటుచేసు కోకుండా యుద్ధప్రాతిపదికన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ చర్యలుచేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కావలి ఆర్డీవో శీనానాయక్, ఇన్‌చార్జ్ డిఎస్పీ కండే శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, తహశీల్దార్ మాధవరెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాసరావు, సుధాకర్, రాజేష్, ఎలక్ట్రికల్, ఆర్అండ్‌బి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## బాలికలకు అవగాహనా సదస్సు




**నెల్లూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:** స్థానిక డికెడబ్ల్యూ జూనియర్ కళాశాలలో సమగ్ర బాలల సంర క్షణ పథకం డిసిపివో బి.సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలికలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఆడపిల్లలు మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో ముందుండాలన్నారు. ఆడపిల్లలకు ఉన్న హక్కుల గురించి, జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వాముల హక్కుల గురించి వివరించారు. బాల్యవివాహాల వలన కలిగే నష్టాల గురించి, బాలలపై జరిగే వేధింపులు, వాటిని ఎలా ఎదుర్కోవాలి అనే వాటిపై, చైల్డ్ లైన్ 1098,112 గురించి తెలియజేశారు. అదేవిధంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం థీమ్ మన సమయం - మన హక్కులు - మన భవిష్యత్తు గురించి వివరించారు. జిఎస్‌డబ్ల్యూఎస్ నుంచి వచ్చిన బాలకృష్ణ మాట్లాడుతూ ఆడపిల్లలు యుక్తవయస్సు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి, పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌వో ఉష, ఎన్‌జివో కవితంరెడ్డి, రవీంద్రనాథ్, కరుణకుమారి, బి.ప్రసన్న, ఐసిపియస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో భూముల రీసర్వే



**సైదాపురం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** భూములకు సంబంధించి పక్కా ప్రణాళికతో రీ సర్వే చేయడం జరుగుతుందని నెల్లూరు ఆర్డీవో మలోలా తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని స్థానిక తహసీల్దారు కార్యాలయాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని జోగిపల్లి, ఎస్‌వి కండ్రిగ గ్రామాల్లో వివిధ భూముల రీ సర్వే పూర్తవడంతో వాటికి సంబంధించిన రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న పలు భూముల రీ సర్వే పక్కా ప్రణాళికతో అధికారులు రీ సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సైదాపురం గ్రామంలో నూతనంగా పెట్రోలు బంకు ఏర్పాటు చేసేందుకు అనుమతులు కోరిన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దారు పి.కృష్ణ, ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ హజరత్తయ్య, గ్రామ వీఆర్వో ముని తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో అవగాహన కల్పించాలి



**నెల్లూరు అక్టోబర్ 11, ప్రభాతవార్త-వైద్యం** సీజనల్ వ్యాధులపై తప్పనిసరిగా గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం.పెంచలయ్య సూచించారు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో పిహెచ్‌సి, యుపిహెచ్‌సీ వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ పిహెచ్‌సీలలో కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు మెడికల్ ఆఫీసర్స్ ట్రైనింగ్ తీసుకోవాల్సిన అవసరం ఉందని, ప్రతి వైద్యుడు ట్యుబెక్టమీ ఆపరేషన్ చేయాలని సూచించారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్ బోర్డుపై వైద్యాధికారి, ఎంఎల్‌హెచ్‌పి, ఎంపిహెచ్‌ఏ,(ఎం అండ్ ఎఫ్) ఆశాల పేర్లు , ఫోన్ నంబర్లు వేయాలని కోరారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలుకు సిద్ధంగా ఉందని తెలియజేశారు. 104 వాహనం ద్వారా గ్రామాల్లో వైద్య సేవలు అందించాలన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో 14 పరీక్షలు నిర్వహించాలని కంటి పరీక్షలతోపాటు కోవిడ్ పరీక్షలు కూడా చేయాలని వివరించారు. జననీ సురక్ష యోజన పథకంలో పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని, హైరిస్క్ గర్భవతుల లిస్టు ప్రకారం గర్భిణీలకు ఫోన్ చేసి వారి ఆరోగ్య సమాచారం తెలుసుకుంటూ ఉండాలని సూచించారు. 52 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యులకు ఈ సందర్భంగా ఆయన ట్యాబ్‌లను అందచేశారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటప్రసాద్, డీఎంఓ హుస్సే నమ్మ, డాక్టర్ సుధీర్, ఎస్ఓ సహన, డాక్టర్స్ డిపిఓ రమేష్, హెల్త్ ఎడ్యుకేటర్ సునీతలు పాల్గొన్నారు.

## రీసర్వేపై ఆర్డీవో సమీక్ష



**మనుబోలు, అక్టోబరు 11 ప్రభాతవార్త** రీసర్వే వల్ల రైతులకు ప్రయోజనాలు వున్నాయని నెల్లూరు ఆర్డీవో మల్లాల పేర్కొన్నారు. స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయంలో నెల్లూరు ఆర్డీవో మల్లాల మంగళవారం విచ్చేసి తహశీల్దార్ సుధీర్ సమక్షంలో సమీక్షించారు. సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రీసర్వే కార్యక్రమం ఎన్నో ఏళ్ల వరకు ఉపయోగం వుంటుందని తెలిపారు. పొలం సాగుచేసుకునే రైతు నుండి వివాదస్పద సమస్యను చక్కబెట్టకోవచ్చునని తెలిపారు. పట్టా భూమిలో ఒకరు, సాగులో ఒకరు వున్న సమస్యలను రీసర్వే ద్వారా చక్కబెడతామని వివరించారు. తాను 84 గ్రామాలు రీసర్వే పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. ఫస్ట్ ఫేజ్‌లో 34 గ్రామాలలో రీసర్వే పూర్తయిం దని తెలిపారు. తహశీల్దార్ సుధీర్, డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## డిసెంబర్ మాసం నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



**వెంకటాచలం అక్టోబర్ 11 ప్రభాతవార్త** జగనన్నకాలనీలో డిసెంబర్ మాసం నాటికి పక్కా గృహాలు నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం వెంకటాచలం మండల కేంద్రం సమీపంలోని జగనన్న కాలనీ లేవుట్, సర్వేపల్లిలోని జగనన్న కాలనీ లేవుట్‌ను కలెక్టర్ చక్రధర్‌బాబు సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు పురోగతిని కలెక్టర్ తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లడుతూ స్టేజ్ కన్వరషన్ పనులల్లో వేగవంతం చేయడంతోపాటు డిసెంబర్ నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. జననన్న కాలనీ లేవుట్‌లో రోడ్లు, ప్రతి యింటికి నీరు, కరెంట్, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల లేని ప్రతి నిరుపేదకు పక్కా గృహము అందించాలనే లక్ష్యంతో నవరత్నాలులో పేదలందరికి ఇళ్లు పథకంలో బాగంగా మెదట విడతలో జిల్లాలోని 58,070 మందికి ఇళ్లు మంజూరు చేయగా అందులో భాగంగా ఏర్పాటు చేసిన 227 జగనన్న కాలనీ లేవుట్‌లో ఇళ్ల నిర్మాణాలు వివిద దశలల్లో ఉన్నాయరన్నారు. ఇప్పటి వరకు మూడు వేల పై బడి ఇళ్ల పూర్తి కాగా డిసెంబర్ మాసం నాటికి ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయటకు అన్ని చర్యలుయతీసుకోవటం జరుగుతందన్నారు. జగనన్న కాలనీ లేవుట్‌లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలకు సంబదించి స్టేజీ కన్వవరషన్ వారిగా బిల్లులు చెల్లించడం, మెటీరిల్ సరపార చేయటం జరుగుతందని నిదులు కోరత లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 12,500 ఇళ్ల స్దలాలు లబ్దిదారులకు మంజూరు చేయటం జరిగిందన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేకదికారిణి నియమించి గ్రామ, మండల స్దాయి, అదికారులను సమన్వయం చేస్తూ త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయటకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇళ్ల నిర్మాణాలకు సంబదించి లబ్దిదారులు ఇబ్బంది పడకుండా స్వయం సహాయక సంఘాలకు వడ్డి లేని రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే ఉచితంగా ఇసుక సిమెంట్ స్టీల్, తదితర మెటీరిల్ అందజేయటం జరుగుతుందన్నారు. ఈనిర్మాణాలు వలన స్దానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాది అవకాశాలు కలుగుచున్నాయన్నారు. అయన వెంట హౌసింగ్ పిడి నాగరాజు, ఈఈ వర్రప్రసాద్, మండల ప్రత్యేక అదికారి ఉపారాణి, తహశీల్దార్ నాగరాజు ఎంపీడివో సుస్మిత, తదితరులు పాల్గోన్నారు.

## సచివాలయాలలో ప్రజలకు అందుబాటులో ఉండాలి



**వెంకటాచలం అక్టోబర్ 11 ప్రభాతవార్త** సచివాలయాలకు వచ్చే ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగలిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చక్రదర్‌బాబు సచివాలయ శిబ్బందికి సూచించారు. మండల పరిది లోని మంగళవారం కనుపూరు బిట్ 1, బిట్ 2, సచివాలయాలను, తిక్కరప్పాడు గ్రామ సచివాల యంను, మనబడి నాడు నేడు పనులను, ఆర్‌బి కే, హెల్త్, క్లీనిక్, నిర్మాణాలను కలెక్టర్ తనీఖీ చేశారు. సచివాలయ రికార్డులు హజరు పట్టిక, పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లడుడూ సచివాలయాలో ఎంత మంది శిబ్బంది ఉన్నారు, ఎవ్వరు ఎవ్వరు ఏటువంటి విదులు నిర్వహిస్తున్నారు,, ప్రజలకు అందిస్తున్న సేవలు పథకాలు గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుచుకున్నారు. సచివాలయానికి వస్తున్న సర్వీసులను ఎప్పటికి అప్పుడు ఎలాంటి పెడింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పదకాలను అసలైన లబ్దిదారులకు అందజేయాలని, ప్రభుత్వ పదకాలు క్రింద లబ్దిపోందిన లబ్దిదారులకు అక్నాలెడ్జ్మెంట్ కార్డులు పంపిణి పూర్తి చేయలన్నారు. క్రాప్ ఇన్స్‌రేన్స్ ఏవిదంగా చేస్తున్నారనే, ఇకేవైసిలో ఉన్న పెడింగ్ పనులను అలాగే ఆదార్ అనుసందాన ప్రకీయను కూడ త్వరగా పూర్తి చేయాలని సచివాలయ శిబ్బందికి అదేశించారు .ఎఎస్‌యం ,ప్రజలకు వ్యాక్సిన్ అందిస్తున్నార, ఎంత మందికి వేశారని మిగిలిన వారికి కూడ పూర్తి చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయలన్నారు.

## సకాలంలో అడిగిన సమాచారం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 11 ప్రభాతవార్త** దరఖాస్తుదారులు అడిగిన సమాచారం సకాలంలో వారికి అందజేయాలని జిల్లాపరిషత్ సీఈఓ బి.చిరంజీవి జెడ్పీ అధికారులు-సిబ్బందికి సూచించారు. సమాచారహక్కు చట్టం అమలులోకి వచ్చి 17 సంవత్సరాలు పూర్తయిన నేపధ్యంలో మంగళవారం జెడ్పీలోని సమావేశమందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ పాలన పారదర్శకంగా జరిగేందుకై సమాచారహక్కు చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందన్న ఆయన ఈ నేపధ్యంలో ఆ చట్టం మేరకు దరఖాస్తుదారులు అడిగిన సమాచారం నిర్దేశించిన సమయానికి అందజేయాల్సివుందన్నారు. అదేవిధంగా సమాచారహక్కుచట్టం దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత దరఖాస్తుదారులపై వుందన్నారు. కాగా ఈ సమావేశంలో జిల్లాపరిషత్‌లోని అన్ని విభాగాలకు చెందిన అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కామాక్షితాయి పొలాలు వేలం



**బుచ్చి అక్టోబర్ 11 ప్రభాతవార్త** ఎగువమిట్ట నందు గల శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి ఆలయానికి సంబంధించిన పొలాలు ఎకరా 46.01 సెంట్లు కి సంబంధించి దేవస్థానం కార్యాలయం నందు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాట ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, దేవస్థానం ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, సమక్షంలో నిర్వహించారు. గత సంవత్సరం వేలంపాట 4,62,200 ఆదాయం వచ్చినట్లు తెలిపారు . ఈ సంవత్సరం నిర్వహించిన పాటలద్వారా 4 లక్షలా 61 వేలా 2 వందల రూపాయాలు ఆదాయం రావడం జరిగిందని అధికారులు తెలిపారు. 14 బిట్లకు గాను ఒక్క బిట్ వాయిదా పడినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో ఎక్స్ అఫిషియో సభ్యులు ఎస్ శశిశేఖర్‌శర్మ, దేవాదాయశాఖ కోవూరు డివిజన్ ఇనస్పెక్టర్ ఎం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే బాలికల అభివృద్ధి సాధ్యం

**చేజర్ల, అక్టోబర్11, ప్రభాతవార్త:** బాలికల అభివృద్ధికి విద్యను మించిన మార్గం లేదని అడిషినల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ , ప్రోగ్రామ్ ఆఫీసర్ జి.వెంకటప్రసాద్ అంతర్జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా ఆదూరుపల్లి గురుకుల పాఠశాలలో జరిగిన బాలికాదినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికా విద్యను అణచివేయకుండా అందర్ని సక్రమంగా చదివించిననాడు సమాజం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. చాలా ప్రాంతాల్లో ఉన్నతపాఠశాలలకు వెళ్ళాలంటే ఆడపిల్లల్ని దూరం పంపడానికి గతంలో తల్లిదండ్రులు ఒప్పుకునేవారు కాదని, అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో బాలికా విద్యవైపు తల్లిదండ్రులు కూడా మొగ్గు చూపుతున్నారన్నారు. అందుకే పోటీపరీక్షల్లో ఎక్కువ శాతం బాలికలే రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. బాలికల రక్షణకోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను చేపట్టిందన్నారు. నిర్భయ, దిశ చట్టాలను అమలులోకి తెచ్చిందన్నారు. ఎక్కడైనా చిన్నపాటి ఇబ్బంది జరిగినా దిశచట్టం ద్వారా నిముషాల్లో సంఘటనా స్థలానికి వెళ్ళి వారిని రక్షిస్తున్నారన్నారు. బాల్య వివాహాలు ఆగేలా చూడాలన్నారు. బాల్యవివాహాల వలన కలిగే అనర్థాల గురించి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నా అవగాహనా లేమితో కొందరు తల్లిదండ్రులు బాల్యవివాహాలను చేస్తూనే ఉన్నారన్నారు . గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్ బి.శైలజాకుమారి మాట్లాడుతూ సమాజంలో కట్టుబాట్లు పేరిట ఆడపిల్లల పట్ల వివక్షత కొనసాగుతుండడం విచారకరమన్నారు. యుక్తవయసులో ఎదురయ్యే అనేక సమస్యలకు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడినప్పుడు జీవితంలో ఏదైనా సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. అందరూ చదువుకొని ఉన్నతస్థానాలను చేరుకోవాలని ఆమెకోరారు. ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారులు డాక్టర్ జ్యోతి, డాక్టర్ నవీన్, హెల్త్ సూపర్‌వైజర్లు సుప్రజ, సత్యవతి, ఎఎన్‌ఎం నీరజ, గురుకుల పాఠశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## అకారణంగా దాడి చేయడం తగదు



**నెల్లూరుటౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని సండేమార్కెట్ నందు గత 30 సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుని జీవిస్తున్న తమపై సండేమార్కెట్ యూనియన్ నాయకులు దాడి చేయడం సరికాదని మీరామెహిద్దీన్, సాధిక్ అనే వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరునగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన మీరామోహిద్దీన్, సాధిక్‌లు తనగోడును వెల్లడీసుకున్నారు..సండేమార్కెట్ నందు వ్యాపారం చేసుకుని జీవిస్తున్న సాధిక్ కుటుంభానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తి బంధువునైన తనకు సండేమార్కెట్ నందు ఉన్న షాపును అప్పగించాడన్నారు. అయితే యూనియన్‌కు చెందిన కిషోర్‌బాబు తనకు చెందిన యూనియన్ చెప్పిన ప్రకారం వినలేదనే అక్కసుతో తమపై దాడికి దిగడం సరికాదన్నారు. తాము యూనియన్‌కు రాజీనామ చేసి సిఐటియు ఆద్వర్యంలో ఉన్న యూనియన్‌లో చేరడంతో అవతల వ్యక్తులు దాడులకు దిగారన్నారు. కిషోర్‌బాబు యూనియన్ తమను బెదిరించి తమ దుకాణాన్ని తెరవనివ్వకుండా చేయ్యాలని చూస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వ్యక్తిని బెదిరించి షాపును విక్రయించకుండా తమ ఆర్థిక స్వలాభం చూసుకునేవిదంగా వ్యవహరించడం సరికాదన్నారు. తమ షాపును అక్రమంగా ఆక్రమించుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకుని దౌర్జన్యాలను అరికట్టాలని, ఈదాడిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈసమావేశంలో సైరాభాను, మీరామోహిద్దీన్ తదితరులు పాల్గోన్నారు.

## ఆక్రమణలు అడ్డుకున్న అట్రాసిటీ కమిటీ



**తోటపల్లిగూడూరు, అక్టోబరు 11 ప్రభాతవార్త** మండలంలోని కోడూరు పంచాయతీ బిట్-1 రెవెన్యూ పరిధిలోని పాముదొరువును అక్రమాదారుల కన్నుపడి రొయ్యల సాగుగా మార్చేందుకు ప్రయత్నించడంతో జిల్లా అట్రాసిటీ కమిటీ స్థానిక గిరిజనులు, రైతులు మంగళవారం అడ్డుకున్నారు. రైతులు, గ్రామస్తుల వివరాల మేంకు కొడూరు పంచాయతీ బిట్-1 రెవెన్యూ పరిధిలోని పాముదొరువు ప్రాంతంలో దాదాపు 50కి పైగా గిరిజన కుటుంభాలు నివసిస్తున్నాయి. వీరందరూ కలిసి తమ అవసరాల కోసం ఈదొరువును ఉపయో గించుకోవడం అనాదిగా కొనసాగుతుంది. అయితే ఈదొరువును రొయ్యల గుంటకు అనువుగా మార్చుకునేందుకు ఎకరా 10సెంట్లు విస్తీర్ణం ఉన్న స్దలాన్ని సొంతం చేసుకునేందుకు స్దానిక రైతు రంగినేని కిరణ్ సోమవారం భారీ యంత్రాలతో దిగడంతో స్దానిక గిరిజనులు, రైతులు ప్రతిఘటించారు. ఈవిషయమై పరిశీలిలను8 వచ్చిన అట్రాసిటీ కమిటీ బృందం సభ్యులు కొప్పోలు రఘ ఈఅక్రమణ విషయమై సదరు రైతును ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడం జరిగిందని దీనివల్ల గ్రామస్తులు ఉపయోగించుకునే పాముదొరువు అక్రమణ విషయం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అట్రాసిటీ కమిటీ పేర్కోంది. అంతేగాకుండా కొందరు స్వార్థపరులు ఈగ్రామంపై దృష్టిపెట్టి ఆక్రమణలకు పాల్పడుతున్నారని కోడూరు చెరువును కూడా కొంతమేర ఆక్రమించారని స్దానిక రైతు, వేముల రూప్‌కుమార్ పేర్కోన్నారు. ఈఆక్రమణల కారణంగా పట్టాదారు రైతు వ్యవసాయం చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నట్లు తెలిపారు. వీటిపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ స్దానిక తహసీల్దార్ తగిన చర్యలు తీసుకుని పొరంబోకు దొరువును కాపాడి ఆక్రమణదారులను కట్టడి చేయాల్సిందిగా కోరుతున్నారు.

## సకాలంలో స్పందించిన పోలీస్



**ఉదయగిరి అక్టోబర్ 11 ప్రభాతవార్త** ఉదయగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో భార్య తనపై పోలీసులకు ఫిర్యాదు చేయవద్దని భర్త ఆత్మహత్య చేసుకో గాకానిస్టేబుల్ అప్రమత్తతో వ్యవహారించి భర్త ప్రాణాలు కాపాడాడు. మంగళవారం ఉదయం ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై సిఐ గిరిబాబు తెలిపిన వివరాల ప్రకారం సర్కిల్ పరిదిలోని సీతారామపురం మండలం గంగవరం గ్రామానికి చెందిన వెన్నం ఆనంద్ (47) ,కమలమ్మ (27) గత తొమ్మిది నెలలుగా వీరు ఉదయగిరిలో నివాసం ఉంటు న్నా రు. వీరికి ఇద్దరు పిల్లలు కలరు ఈ మద్య ఆనంద్ కమలమ్మల మద్య ఘర్షణలు జరుగుతు న్నాయి. ఈక్రమంలో కమలమ్మ ఆనంద్‌పై ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్‌కి రాగా తనపై కేసు పెడితే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తు తనతోపాటు తెచ్చుకున్న కత్తితో గామ పరచుకున్నాడు. వెంటనే స్పందించిన సెంట్రీ వినోద్‌కుమార్ ఆనంద్‌ను ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వెళ్లి ప్రథమ చికిత్స చేయించి ప్రాణాలు కాపాడారని అన్నారు. ఆనంద్ ఆరోగ్య పరిస్థితి బాగుందని సిఐ తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సిఐ గిరిబాబు, ఎస్ఐ అంకమ్మ, సిబ్బంది వినోద్‌ని అభినందించారు.